www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -159 మంగళవారం 9 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# క్యాన్సర్ కు వ్యాక్సిన్

**వైద్య రంగంలో సంచలనం.. క్యాన్సర్‌ను ఎదుర్కొనే టీకాను అభివృద్ధి చేసిన రష్యా**

**ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా**

**'ఎంటర్‌మిక్స్' టీకా తయారీ**

**క్యాన్సర్ కణితుల పెరుగుదలను 80 శాతం వరకు తగ్గించినట్టు వెల్లడి**

**తొలుత పెద్దప్రేగు క్యాన్సర్‌పై ప్రధానంగా దృష్టి**

**మెదడు, చర్మ క్యాన్సర్లకు కూడా టీకాలపై పరిశోధనలు**

న్యూఢిల్లీ,: **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి చికిత్సలో సరికొత్త ఆశలు రేకెత్తిస్తూ రష్యా శాస్త్రవేత్తలు కీలక ముందడుగు వేశారు. క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ఒక సరికొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశామని, అది ప్రస్తుతం వాడుకకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. రష్యాకు చెందిన ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబీఏ) ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. మిగతాది 2లో...




# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్



**ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..**

**ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి**

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**

**సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్**

**సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు..మిగతాది 2లో...

# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

**పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్**

**అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం**

**మీడియా సమావేశంలో కెటిఆర్ విమరంశలు**




హైదరాబాద్, **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితీఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. .మిగతాది 2లో...

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

**గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్**



**ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం**

**ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు**

**మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం**

**మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి**

**తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం**

హైదరాబాద్, **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు..మిగతాది 2లో...

# నేపాల్‌లో రణరంగం..

**సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి**



# బీజేపీ నూతన కమిటీ

**ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8 మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీ ఏర్పాటు**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్**

**ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు**

బీజేపీ అధిష్ఠానం తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించింది. ఈ కమిటీలో ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉంటారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు..మిగతా2లో...



# తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

**వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ**

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి**




హైదరాబాద్ : **సెప్టెంబర్ 8(జర్నలిస్ట్ వార్త):**తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

# బీజేపీకి చాన్స్ ఇవ్వొద్దు

**పార్టీని మూడు క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి**

**బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు పోవాలి**

**కామారెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయం**

**హైదరాబాద: సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న సంక్షోభాన్ని తమకు అనుకూలంగా మల్చుకునేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలని టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయించింది. ఇతర పార్టీలకు చెందిన నాయకులను ఘర్ వాపసీ పేరిట కాంగ్రెస్‌లో చేర్చుకోవాలనీ, బీఆర్ఎస్ నుంచి వచ్చే విషయంలో మరింత స్పీడ్‌గా వ్యవహరించాలని సూచించింది. రాజకీయ పరిణామాలు మారుతున్న నేపథ్యంలో .మిగతాది 2లో...



**సిఎం రేవంత్‌పై పరువునష్టం కేసు**

# బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం

న్యూఢిల్లీ: **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
: సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

# క్యాన్సర్ కు వ్యాక్సిన్

(మొదటి పేజి తరువాయి)

'ఎంటర్‌మిక్స్' అని పేరు పెట్టిన ఈ వ్యాక్సిన్‌పై ఏళ్ల తరబడి పరిశోధనలు నిర్వహించినట్టు ఎఫ్ఎంబీఏ అధిపతి వెరోనికా స్కోర్ట్సోవా తెలిపారు. మూడేళ్ల పాటు జరిపిన ప్రీ-క్లినికల్ ప్రయోగాల్లో ఈ టీకా అద్భుతమైన ఫలితాలను ఇచ్చినట్టు ఆమె వివరించారు. ఈ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని, ఎంతో సమర్థవంతంగా పనిచేసిందని చెప్పారు. కొన్ని రకాల క్యాన్సర్లలో కణితుల పెరుగుదలను 60 శాతం నుంచి 80 శాతం వరకు తగ్గించిందని, ప్రయోగాలకు గురైన జీవుల మనుగడ రేటు కూడా గణనీయంగా మెరుగుపడిందని ఆమె పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో కొన్ని వ్యాక్సిన్లలో ఉపయోగించిన ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీనే ఈ క్యాన్సర్ టీకాలోనూ వినియోగించడం గమనార్హం. ఈ టెక్నాలజీ ద్వారా శరీరంలోని కణాలకు క్యాన్సర్ కణాలపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించే ప్రోటీన్లను తయారు చేసేలా శిక్షణ ఇస్తారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను తొలుత పెద్దప్రేగు క్యాన్సర్ చికిత్స కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనితో పాటు వేగంగా వ్యాపించే మెదడు క్యాన్సర్ (గ్లయోబ్లాస్టోమా), కంటి క్యాన్సర్ సహా కొన్ని రకాల చర్మ క్యాన్సర్లకు (మెలనోమా) కూడా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.

# కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?

(మొదటి పేజి తరువాయి)

మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

# నేపాల్‌లో రణరంగం..

## సోషల్ మీడియాపై నిషేధంతో హింస, 9 మంది మృతి

సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం విధించిన నిషేధం నేపాల్‌ను రణరంగంగా మార్చింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ యువత చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండులో సోమవారం జరిగిన నిరసనల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 42 మందికి పైగా గాయపడటంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా 'హమి నేపాల్' అనే సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు సోమవారం ఉదయం ఖాట్మండులోని మైతిఘర్ వద్ద సమావేశమయ్యారు. "సోషల్ మీడియాను కాదు, అవినీతిని మూసేయండి," "మా భావప్రకటనా స్వేచ్ఛను హరించవద్దు" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ జెండాలు చేతబూని, జాతీయ గీతం ఆలపిస్తూ పార్లమెంట్ భవనం వైపు భారీ ర్యాలీగా కదిలారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బారికేడ్లను దాటుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు మొదట టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. అయినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో న్యూ బానేశ్వర్ ప్రాంతం దద్దరిల్లింది. కాల్పుల్లో గాయపడిన వారిని సమీపంలోని సివిల్, ఎవరెస్ట్ ఆసుపత్రులకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 9 మంది మరణించినట్లు సివిల్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోహన్ చంద్ర రేగ్మి ధ్రువీకరించారు.సోషల్ మీడియా నిషేధం తమ ఆగ్రహానికి తక్షణ కారణమే అయినప్పటికీ, దేశంలో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థాగత అవినీతే తమ ప్రధాన ఆందోళనకు కారణమని నిరసనకారులు స్పష్టం చేశారు. "ఈ నిషేధం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. గత తరాలు అన్నీ సహించాయి, కానీ మా తరంతో ఇది ఆగాలి" అని ఇక్షమా తుమ్రోక్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లర్ల నేపథ్యంలో ఖాట్మండు జిల్లా యంత్రాంగం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. రాష్ట్రపతి, ప్రధాని నివాసాలు, సింఘ దర్బార్ పరిసరాల్లో మధ్యాహ్నం 12:30 నుంచి రాత్రి 10 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుందని అధికారులు ప్రకటించారు. ఖాట్మండులో మొదలైన ఈ నిరసనలు క్రమంగా దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా వ్యాపిస్తున్నాయి.

# బీజేపీ నూతన కమిటీ

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, బండారి శాంతి కుమార్, కొల్లి మాధవి, జయశ్రీ, బండా కార్తీక్ రెడ్డి, రఘునాథ్ రావు, కల్యాణ్ నాయక్‌లను నియమించినట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, వివిధ మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులను కూడా నియమించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా బిఆర్ఎస్

హైదరాబాద్ **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు- తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు- సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు-, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు-గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్- బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ-వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్- బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్

(మొదటి పేజి తరువాయి)

ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో్ర పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగనున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

(మొదటి పేజి తరువాయి)




రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా.

హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# బీజేపీకి చాన్స్ ఇవ్వొద్దు

(మొదటి పేజి తరువాయి)

నాయకత్వం క్రియాశీలకంగా ఉండాలనీ, ముఖ్యంగా చేరికల విషయంలో దూకుడుగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేసింది. ముఖ్యంగా పార్టీని వీడిన నాయకులకు తిరిగి రావాలని ఆహ్వానించింది. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వారంరోజుల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నియమించాలని నిర్ణయించింది. ఈ నెలాఖరులో గ్రామ, మండల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా అన్ని స్థాయిలో నాయకులు కృషి చేయాలని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ నిర్మాణం బలంగా ఉండాల్సిన అవసరముందని సూచించింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని భావిస్తోంది. అందుకోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని క్యాడర్‌ను ఆదేశించింది. పార్టీని మూడు క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలని సూచించింది. అందుకోసం ఇప్పటికే కో ఆర్డినేటర్లను నియమించినట్టు తెలిపింది. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 15న కామారెడ్డిలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సమావేశం ఆయనకు అభినందనలు తెలిపింది.

కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు చెందిన నాయకులు బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ నిలిచిందన్నారు.లక్ష మందితో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఓట్ చోరీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారనీ, ఆయనకు అండగా ఉండాలని చెప్పారు. పదవే పరమావధిగా భావించే మోడీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీని కారణంగానే మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చారని చెప్పారు. బీజేపీ నాయకులకు ఎన్నికలు వస్తే దేవుడు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరుకుమార్ దేవుళ్ళ పేరు చెప్పి గెలిచారని విమర్శించారు. దేవుళ్ళకు, బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. 2029లో మోడీకి పరాభవం తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఖేల్ ఖతమని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత ప్రకటనతో కేసీఆర్ కుటుంబం దోపిడీ బట్ట బయలైందని తెలిపారు. కార్లలో డీజిల్ పోసుకోలేని కేసీఆర్ కుటుంబం%ౌ%అవినీతి సొమ్ముతో వేల కోట్లకు పడగలెత్తిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

### ఆర్టీసీ వర్క్ షాప్ తరలింపు

# తక్షణమే ఆపేయాలి..

### థామస్ రెడ్డి..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** ఆర్టీసీ వర్క్ షాపుల తరలింపును తక్షణమే ఆపేయాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రతినిధి బృందం ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ఆర్టీసీ ఆపరిష్కృత కార్మిక సమస్యల మీద ముఖ్యంగా కార్మికులను అత్యంత ఆందోళనకు గురి చేస్తున్న వర్క్ షాప్ ల ఎత్తి వేతకు యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని విరమింపజేయాలని, తక్షణం ఆర్టీసీ వర్క్ షాపుల తరలింపును ఆపివేయాలని తద్వారా సంస్థకి కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా ఆర్టీసీలో జరుగుతున్న పరిణామాలు,పని ఒత్తిడి,పెండింగ్ లో ఉన్న విలీన ప్రక్రియ ఇంకా యూనియన్ల పునరుద్ధరణ మీద చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. నాయకుల విజ్ఞప్తికి మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి వర్క్ షాపుల తరలింపు తన దృష్టికి రాలేదని అదేవిధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ముఖ్య సలహాదారు బొయపల్లి యాదయ్య, గ్రేటర్ జోనల్ కార్యదర్శి ఆర్ ఎన్.రెడ్డి, హైదరాబాద్ రీజియన్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్,సికింద్రాబాద్ రీజియన్ కార్యదర్శి గోపు శ్రీనివాస్,అక్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ఉక్కుపై కేంద్రం విముఖత

### -దశరథ రామ రెడ్డి

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
బయ్యారం ఉక్కుపై కేంద్రం,రాష్ట్రం విముఖత చూపించడం సరికాదని ఆలిండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.దశరథ రామ రెడ్డి ధ్వజమెత్తారు. బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కనీ అన్నారు.ఈ మేరకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభిస్తే



50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. అంతేకాకుండా 2 లక్షల కోట్ల రూపాయల పైనే ముడి ఖనిజం ఉందని ప్రభుత్వం అంచనా వేసిందని గుర్తు చేశారు.ఎన్నికల ముందు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014లో తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి పొందు పరిచిన విభజన హామీలు అని అన్నారు.బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ పిలుపు నిచ్చింది. కార్యక్రమంలో సభాధ్యక్షుడు సర్వయ్య,ప్రొఫెసర్ రమణ, వెంకటేశ్వరరావు, సంగీతం రాజలింగం, డాక్టర్ రాజేష్ కుమార్, నాగేశ్వరరావు,బాల్ రాజు,బాలస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బారికేట్లను ఢీకొని ఇద్దరు యువకుల మృత్తి

**ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 8,**
బారికేట్లను ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గండిగూడకు చెందిన మంచర్ల అఖిల్ (22), మదనలపల్లికి చెందిన చింటు(23) స్నేహితులు.ఆదివారం వీరిద్దరు గండిగూడ నుంచి యమహా ఆర్.15 బైక్ (టిజి.07 కే 7813) పై పాలమాకుల వైపు వెళ్తున్నారు. మదనపల్లి మహేంద్ర షో రూమ్ ఎదురుగా ఎన్.హెచ్ 44 రహదారి విస్తరణ పనులు



జరుగుతున్నాయి. అక్కడ ప్రమాదలు జరగకుండా ఏర్పాటు చేసిన బారీకేడ్లకు వీరు గమనించకుండా బైక్ తో భారీకేట్లకు వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఇట్టి విశ్యమై ఫిర్యాదుదారురాలు చట్ట రీత్యా తగు చర్య తీసుకోవాలని అభ్యర్థించాగా.ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## సంచార విముక్త జాతుల దినోత్సవం జయప్రదం చేయండి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తేదీ 10-9-2025 రోజున రవీంద్రభారతిలో నిర్వహించే సంచార విముక్త జాతుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి.ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లుభట్టి విక్రమార్క,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హాజరు



కానున్నారు.వివిధ సంచార జాతుల కలలు ప్రదర్శించబడతాయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంచార జాతులు యొక్క ఐక్యమత్యాన్ని చాటాలని కోరుతున్నాము.
ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికిసంచార జాతుల సంఘం యువజన అధ్యక్షులు బండారు యువరాజు వంశరాజ్ బండారి సంజీవ గంధం శ్రీనివాస్ శివకృష్ణ బాంబే కాలనీ నందనవనం అధ్యక్షుడు మల్లేష్ శ్రీను శివ మూర్తి నరేష్ రమేష్ మైసయ్య పెద్ద బుట్ట అన్న చిన్న బుట్టన్న మల్లేష్ సుధాకర్ రవి సురేష్ బాలరాజ్ వెంకటయ్య సుధాకర్ చిన్న సతీష్ చిన్న కురుమయ్య బాలకృష్ణ మరియుస్థానిక వంశరాజ్ సంఘం నాయకులు ఇంకా వంశరాజ్ యూత్ మెంబర్స్ పాల్గొన్నారు.

# అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం..

## రాష్ట్ర అధ్యక్షులుగా మాంజాల రమేష్ ఎన్నిక..

**ప్రజావినికిడి, (అబిడ్స్):**
ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మాంజాల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ జనరల్ సెక్రటరీ గుంజ శ్రీనివాస్ లు%అ% ప్రకటించారు.ఈ మేరకు వారు మాంజాల రమేష్ కు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ,ఓబీసీ లో అత్యంత వెనుకబడిన వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కుంటున్న అనేక సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు.గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ,మన ముందున్న ప్రధాన డిమాండ్లు వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడం, రాష్ట్రంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకునిగా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. నూతనంగా ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాంజాల రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటించి వడ్డెరుల సమస్యలను తెలుసుకొని,వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. వడ్డెర సామజిక వర్గం అభ్యున్నతికి,సమాజ అభివృద్ధికోసం తన వంతు కృషి చేస్తానని సంకల్పం చేశారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీతో పాటు జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్,గుంజ శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి,రాష్ట్ర నాయకులూ రేపాని కాశీనాథ్,డాన్ శ్రీను, సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రసాద పంపిణీ

**ప్రజావినికిడి, (గోషామహల్):**
గ్రేటర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా మహా ప్రసాద పంపిణీ కార్యక్రమం సిద్దంబర్ బజార్ లోని గోల్ మసీదు సమీపంలోని రాజధాని హోటల్ పక్కన ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా 15 వేల మందికి పైగా భక్తులకు మహా ప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిరీష్ దండూ విచ్చేయగా,గౌరవ అతిథులుగా ఉప్పల శ్రీనివాస్, బోగారపు దయానంద్, మమతా సంతోష్ గుప్త,చీకోటి ప్రవీణ్ హాజరయ్యారు.ఈ మహా ప్రసాద సేవను




చిరస్మరణీయంగా నిలిపేందుకు కృషి చేసిన సభ్యులు, సేవకులు,దాతలకు సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గ్రేటర్ వైశ్య యూత్ అసోసియేషన్ మహా ప్రసాద పంపిణీ విజయవంతంగా 9 సంవత్సరాలు పూర్తి చేసి 10వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వివేక్ యాస్కీప్రధాన కార్యదర్శి సాకేత్ చిట్టిమల్ల,కోశాధికారి ఉపేందర్ గుప్త తాటికొండ, కార్యకర్తలుజికార్తిక్ కుమార్ పెద్ది, ప్రవీణ్ తల్లాడ,విష్ణు వర్ధన్ కోటగిరి, వెంకటేష్ పోల, బాలకృష్ణ అమరావతి, పవన్ గజవాడ,ప్రవీణ్ కుమార్ సిద్దంశెట్టి, వెంకటరమణ గుండ తదితరులు పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌లో బైక్ దొంగల ముఠా అరెస్ట్

**టెక్నికల్ ఆధారాలతో కేసు ఛేదన 4 బైక్‌లు,2 లక్షలు స్వాధీనం..**

**నిందితులు రిమాండ్‌కు తరలింపు..**

**షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో,సిఐ విజయ్ కుమార్ వివరాలు వెల్లడి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని ఇళ్ల ముందు పార్క్ చేసిన బైక్‌లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.జూలై 11వ తేదీ ఉదయం ఇందిరానగర్ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు తన గ్లామర్ బైక్ (AP-36-AZ-4694) ను ఇంటి ముందు పార్క్ చేసి, కొద్ది గంటల తర్వాత చూసేసరికి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు టెక్నికల్ ఆధారాలతో దర్యాప్తు కొనసాగించారు.సెప్టెంబర్ 11న పోలీసులు మోద్దుపల్లి శివ (23), బ్యాగరి రామచందర్ (28) లను అరెస్టు చేశారు. విచారణలో





కేసు చేధించిన పోలీసులకు రివార్డుల ప్రశంస పత్రాలనుఅందజేస్తున్న ఎసిపి లక్ష్మీనారాయణ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్..

నిందితులు షాద్‌నగర్ పరిధిలో ఇండ్ల ముందు తాళాలు వేసిన బైక్‌లను గమనించి, ఎవరూ లేని సమయంలో హ్యాండిల్ విరగ్గొట్టి దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు.

### స్వాధీనం చేసిన వాహనాలు

గ్లామర్ బైక్, AP-36-AZ-4694,పల్సర్ బైక్ TS-07-KD-6756,పల్సర్ బైక్ - TS-07-FJ-4081,హీరో స్ప్లెండర్ ప్లస్ - TS-07-FJ-7674 నాలుగు బైకులు, రూ. 2 లక్షలు నగదు రికవరీ చేసినట్టు పేర్కొన్నారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్టు పేర్కొన్నారు.
ఈ కేసు ఛేదనలో శంషాబాద్ డిసిపి రాజేశ్,అడిషనల్ డిసిపి కె.పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ పి.విజయ్ కుమార్,డిఐ వెంకటేశ్వర్లు,డి.ఎస్.ఐ జి.శివరెడ్డితో పాటు క్రైమ్ టీమ్ సభ్యులు రవీందర్,సంతోష్, కర్ణాకర్,జాకీర్,రాజు కీలక పాత్ర పోషించారు.కేసు చేదించిన పోలీసులకు రివార్డులను ప్రశంస పత్రాలను అందించారు.

## నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వనా..

### కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే లను కలిసిన ఆర్ పి ఐ జాతీయ నేత కొంపల్లి ప్రభుదాస్..

**ప్రజావినికిడి,(సిద్ధిపేట):**సెప్టెంబర్ 8,నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వనా, సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అత్వాలే లను పలు సమస్యలపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ ఆర్గనైజర్, ఆంధ్ర,తెలంగాణ అబ్జర్వర్ కొంపల్లి ప్రభుదాస్ దిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలోని ఎస్సీలపై జరుగుతున్న దౌర్జన్యాలు దానికి తోడు అధికారుల నిర్లక్ష్యవైఖరి,రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలపై చిన్నచూపు వారిపైనే జరుగుతున్న అన్యాయాలపై విన్నవించారు. ఇందుకు కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి,త్వరలో తెలంగాణలో సమీక్ష సమావేశం నిర్వహించి న్యాయం జరిగే విధంగా చేస్తానని హామీ ఇచ్చారని ప్రభుదాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో



ఆర్ పి ఐతెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు,గుండెల దేవరాములు,పతంగి లింగయ్య,బొద్దుల వెంకటేష్ పాల్గొన్నారు.



# వీరనారి ఐలమ్మ మహిళా లోకానికి స్ఫూర్తి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**చాకలి ఐలమ్మ విగ్రహ విష్కరణకు ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్..**

**కల్వకుర్తి నియోజకవర్గంలోని రావిచేడులో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం..**

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,బిజెపి నేత ఆచారి..**





**ప్రజావినికిడి,(కల్వకుర్తి):**దేశంలో కొందరు మహనీయులు స్వతంత్ర పోరాటం కోసం రంగంలోకి దిగితే,కొందరు సామాజిక న్యాయం కోసం పోరాటం చేశారని,అలాంటి వారిలో వీరనారి ఐలమ్మ కూడా ఒకరిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రావిచేడు గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చాక అసమానతలు లేని ప్రపంచాన్ని సృష్టించేందుకు మహాత్మా గాంధీ కన్నకలలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజం చేశారని గుర్తు చేశారు.ఇలాంటి మహానుభావులను నిత్యం తలుచుకొని వారిని పూజించాలని అన్నారు.చాకలి ఐలమ్మ త్యాగాలు మరువలేనివని,బడుగు వర్గాల ఉన్నతికి ఆమె ఎంతో కృషి చేశారని ప్రశంసించారు.సేవా తత్పరతకు,త్యాగ నిరతికి కులాలు, మతాలతో సంబంధం ఉండదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ,ఆనాటి చాకలి ఐలమ్మ కాలం నుంచి నేటిదాకా దేశం కోసం నడుము కట్టిన మహిళా మనులు ఎందరో ఉన్నారని అన్నారు.చట్టసభలలో 33 శాతంమహిళా రిజర్వేషన్ అమలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేశారు.వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా కష్టపడి పని చేస్తున్నారని,ఏ అవసరం ఉన్న నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాట్లాడి అభివృద్ధి వైపు అడుగులు వేస్తారని అన్నారు.బిజెపి నేత ఆచారి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనైనా,ఇతర ఏ సంక్షేమ పథకాలలోనైనా బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,స్థానిక ఎమ్మెల్యే ఇందుకోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పోరాటంలోనూ బీసీల పాత్ర ఉందని, కానీ ప్రతి చోటా బీసీలు వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల భవిష్యత్తు కోసం నిరంతర పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## సంచార విముక్తుల జాతి దినోత్సవ వేడుకల వాల్ పోస్టర్లను మంత్రి పొన్నంప్రభాకర్ చే ఆవిష్కరణ..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** సోమవారం రోజు గాంధీభవన్ లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపార్టీ జైపాల్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్న సంచార విముక్తుల జాతి దినోత్సవ వేడుకల వాల్ పోస్టర్లను మన ముఖ్య అతిథి గౌరవ బీసీ మినిస్టర్ పొన్నంప్రభాకర్ చే గాంధీభవన్లో ఆవిష్కరించడం జరిగింది.ఈ ఆవిష్కరణ సమావేశంలో రాష్ట్ర సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఒంటెద్దు నరేంద్ర,రాష్ట్ర అధ్యక్షులు తిప్పిరిషెట్టి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగజోగి శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ గుండ్లపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్నీరు నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు.

# మా జీవనాధారమైన పంట పొలాలలో రోడ్ అలైన్మెంట్ వద్దే వద్దు

**త్రిబుల్ ఆర్ రోడ్డు వేసేందుకు మేము ఒప్పుకోము - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రైతుల వినతిపత్రం**

**- షాద్ నగర్ నియోజకవర్గ భూ నిర్వాసితుల ఆందోళన**

**హైదరాబాదులోని హెచ్ఎండిఏ ఆఫీసులో త్రిబుల్ ఆర్ కు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తంగెళ్ళపల్లి గ్రామ రైతుల ఫిర్యాదు**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని రైతుల పచ్చని నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) వద్దనీ ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకోవాలని,రోడ్ అలైన్మెంట్ వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం తంగేళ్లపల్లి,కంసాన్ పల్లి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులు,ఓవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరోవైపు హెచ్ఎండిఏకు ఫిర్యాదు పత్రం ఇచ్చారు.ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితుల పేరుతో పచ్చని పంట పొలాలతో కలిగిన భూములను ఉన్న భూములను కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వారు ఇచ్చిన వినతిపత్రం ప్రకారం తరతరాలుగా వ్యవసాయమే జీవనాధారం చేసుకుని బ్రతుకుతున్న వారి కుటుంబాలు ఎన్నో ఉన్నాయని,వ్యవసాయం లేకపోతే వారికి జీవితమే లేదంటూ,దాదాపు 100 ఎకరాల ఉరి చెరువుతో నీటి వసతి పుష్కలంగా ఉండి సంవత్సరానికి రెండు పంటలు పండిస్తున్నామని,వరి మొక్కజొన్న పండ్ల తోటలో కూరగాయలు తోటకూరలు వివిధ పంటలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామ్మన్నారు.ఇప్పుడు ఆర్ఆర్ఆర్ రోడ్డులో మా పచ్చని పంట పచ్చని పంట భూములు పోవడంతో మా బతుకులు అగమ్య గోచరంగా తయారవుతాయని, పచ్చని పంట పొలాలలో నుండి రోడ్డు వేయడం వలన మా పిల్లల బతుకులపై విషం కక్కినట్టుగా అస్తవ్యస్తంగా మారి జీవితాలు నాశనం అవుతాయని పంట భూములపై కాకుండా ప్రభుత్వ బంజరు భూములలో నుండి రోడ్డు వేయడం వలన సన్న చిన్న కారు రైతుల భూములకు ఎలాంటి ప్రమాదం ఉండదని గ్రామస్తులు కోరుతూ,చట్ట ప్రకారంగా గ్రామ రైతులకు న్యాయం చేయాలని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కొత్త అలాట్మెంట్ ఇచ్చి రోడ్డు మార్గాన్ని మార్చాలని తంగెళ్లపల్లి భూ నిర్వాసితులు డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, రహదారులు వేసేందుకు అనేక మార్గాలు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా పేద రైతుల భూముల నుంచి రోడ్లు వేయడం ఇంతవరకు సమంజసం అంటూ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు.

## శ్రీ లక్ష్మీ అంబికా రెసిడెన్సీలో రూ.2లక్షల16వేలకు లడ్డూను కైవసం చేసుకున్న కొయ్యడ మీనాక్షి శ్రీనివాస్..

**రూ.1లక్ష15వేలకు వస్త్రాలు కైవసం చేసుకున్న బి బ్లాక్ శ్రీకాంత్..**







**ప్రజావినికిడి,(హైదరాబాద్):** గడ్డిఅన్నారం డివిజన్ నేతాజీ నగర్ లోని శ్రీ లక్ష్మీ అంబికా రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన గణపయ్య లడ్డు వేలంపాటలో రూ. 2లక్షల16వేలకు లడ్డూను కొయ్యడ మీనాక్షి శ్రీనివాస్ లడ్డూని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా అపార్ట్ మెంట్ అధ్యక్షుడు కాసం రాంరెడ్డి మాట్లాడుతూ తమ అపార్ట్మెంట్ లో గణేశుని ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి భక్తి శ్రద్ధలతో గణనాధుని నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం లడ్డుని కైవసం చేసుకున్న కొయ్యడ మీనాక్షి శ్రీనివాస్ తో పాటు వస్త్రాలు ఒక రూ 1లక్ష15 వేలకు అందుకున్న బి బ్లాక్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులను రాంరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం మహిళా రైతుల తిప్పలు..

**400 బస్తాల యూరియా రైతులకు అందించటానికి 10 గంటలు లైన్ లో రైతులు నిలబడాలా..?**

**మీరు ఫ్యాన్ కింద కుర్చీలో కూర్చొని అన్నం పెట్టే రైతన్నలను ఎండలో 10 గంటలు నిలబెడతారా..?**

**ఇదేనా షాద్ నగర్ పిఎసిఎస్ ఉద్యోగులు రైతులకు ఇస్తున్న గౌరవం..?**

**ఇలా చేస్తే ప్రభుత్వాలకు చెడ్డపేరు రాదా..? సరిపడా ఎరువులు అందక ఆవేదన..**

**మహిళ రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న పిఏసియస్ ఉద్యోగులు..**

**రైతులు తాగేందుకు మంచినీళ్లు ఇవ్వరా..?**

**అన్నం పెట్టే రైతన్నలకు ఎన్నో ఇబ్బందులు కలిగిస్తున్న షాద్ నగర్ పిఎసిఎస్ ఉద్యోగస్తులు..**

**ఎందుకు ఈ పిఎసిఎస్ సంస్థలు..?**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలో యూరియా కోసం మహిళా రైతులు క్యూల్లో బారులు తీరుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచే పీఏసీఎస్ వద్ద నిలబడ్డా, చాలామందికి రెండు బ్యాగులు మాత్రమే దొరకగా,మరికొందరికి మాత్రం పూర్తిగా అందక నిరాశగా వెనుదిరిగారు.

రోజులు గడుస్తున్నా, గంటల తరబడి ఎదురుచూసినా యూరియా దొరకడం లేదు.పంట పొలంలో వాడితేనే పంట కాపాడతాం.కానీ ప్రభుత్వం సరఫరా పెంచకపోవడంతో

మా పరిస్థితి దయనీయంగా మారింది.అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేకంగా మహిళా రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. మేము ఉదయం నుంచి చిన్నపిల్లలతో,వంటింటి పనులు వదిలి ఎరువుల కోసం క్యూలో నిలబడుతున్నాం. అయినా సరిపడా యూరియా ఇవ్వడం లేదు.ఈ పరిస్థితి కొనసాగితే పంటను ఎలా కాపాడుకోవాలి.? అని ప్రశ్నించారు.

మొత్తం 800 బస్తాల యూరియాను షాద్ నగర్ పీఏసీఎస్ (400), ఎలికట్ట రైతు వేదిక (200),వెలిజర్ల రైతు వేదిక (200),చించోడు రైతు వేదిక (200)ల్లో పంపిణీ చేసినా,రైతుల అవసరాలను తీర్చలేకపోయిందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

రైతులు మాత్రం ఘాటుగా డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం తక్షణమే సరిపడా యూరియా అందించకపోతే మా పంటలు దిగుబడి ఎలా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాటలు కాదు,చర్యలు కావాలి అని హెచ్చరించారు.షాద్ నగర్ పిఎసిఎస్ కార్యాలయంలో అధికారుల పనితీరు అయోమయంగా ఉన్నదని పలువురు రైతులు మహిళలు ఆవేదన చెందుతూ,

శాపనార్థాలు పెడుతున్నారు.ఏది ఏమైనా పిఎసిఎస్ ఉద్యోగస్తులు మహిళలపై మానవత దృక్పథ్యతో గౌరవించాలని వారిని గంటల తరబడి నిలబెట్టి ఇబ్బందులు చేయకూడదని అలాగే రైతన్నలు వయసు మీద పడి ఉన్న రైతన్నలను రోజుల తరబడి లైన్లో నిలబెట్టి ఇబ్బందులు చేయకూడదని త్రాగేందుకు నీరు లేదు తినటానికి పక్కకు వెళితే లైను పోతుందని ఉద్దేశంతో గంటల తరబడి లైన్లో నిలబడి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పొలాలలో రోజంతా పనిచేస్తారు.కానీ యూరియా కోసం మీ దగ్గర రోజు మొత్తం లైన్ లో నిలబెట్టడం సరైన పద్ధతేనా అంటూ చూసేవారు విమర్శిస్తున్నారు.మీరు మాత్రం డోర్లు పెట్టుకొని గ్రిల్స్ వేసుకొని పోలీసుల ను కాపలా పెట్టుకొని ఫ్యాన్ కింద దర్జాగా కూర్చుని గంటల తరబడి నిల్చున్న రైతులను ఒక్కొక్కరికి నిదానంగా చిట్టీలు రాసి ఇవ్వడం యూరియా కోసం డబ్బులు చెల్లించాలంటే గంటల తరబడి లైన్లో నిలబెట్టి డబ్బులు కట్టించుకోవడం కౌంటర్ దగ్గర ఒక్కరు ఒక్కరు ఉండి గంటల తరబడి రైతులను ఇబ్బందులు చేయడం సరైన పద్ధతి కాదని మీ నుంచి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పలువురు నాయకులు విమర్శిస్తూ వెళ్ళిపోతున్నారు. ఇప్పటికైనా పిఎసిఎస్ కార్యాలయంలో కౌంటర్లు గంటల తరబడి రైతులను నిలబెట్టకుండా ఇచ్చే 200 బ్యాగులు ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అందిస్తారా మిమ్ములను అడిగే వారు లేరనే ఉద్దేశమే కదా అని కొందరు అంటున్నారు.నిజమే కదా ఇచ్చే 200 బ్యాగులు 10 గంటల సమయం పడుతుందా అని కొందరు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఏదేమైనా షాద్ నగర్ పిఎసిఎస్ సిబ్బంది పద్ధతి మార్చుకొని రైతులకు మహిళా రైతులకు తగిన గౌరవం ఇస్తూ ప్రభుత్వాలు అందించిన యూరియా రైతులకు అందించి వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని పలువురు కోరుతున్నారు.

# పెన్షన్ పెంపు కోసం ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కండి.

**పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి పెన్షన్ దారులకు నమ్మకద్రోహం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**పెంచుతామన్న పెన్షన్ ముఖ్యమంత్రి పెంచరు. ప్రతిపక్షం అడుగరు.? కాబట్టే పేద వర్గాల బిడ్డగా పెన్షన్ కోసం కొట్లాడుతున్నాను.**

**రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చెయ్..**

**కాళ్లులేనోల్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ పైసలను ఎగగొట్టి రేవంత్ సర్కార్ దగా చేసింది..**

**పెన్షన్ పెంచేంత వరకు పోరాటం ఆగదు మందకృష్ణ మాదిగ..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని హాజిపల్లి రోడ్డులో గల గౌరీ ఫంక్షన్ హాల్ లో సభాధ్యక్షులు వి హెచ్ పిఎస్ మహిళా అధ్యక్షురాలు సిలివేరి యాదమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ,

వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 కి ఆంధ్రప్రదేశ్ లో లాగా పెంచి, తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పెన్షన్ పెంచుతామని గద్దెనెక్కి 21నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్, పెంచకుండా నమ్మకద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకు ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కావాలని,పోరాటం ద్వారానే పాలకుల మెడలు వంచి పెన్షన్ సాధించుకుందామని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి బంగ్లాలో పుట్టాడు,కేసీఆర్ గడిలో పుట్టాడు వేల ఎకరాల భూస్వాముల కుటుంబాల్లో పుట్టారు కాబట్టి వాళ్లకు పేదల బాధలు పట్టవు,నేను పూరి గుడిసెలో పుట్టాను,పేదల బాధలు నాకు తెలుసు కాబట్టే పెన్షన్ పెంచాలని పేదల కోసం రాష్ట్రం మొత్తం తిరుగుతున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేయూత పెన్షన్ 4 వేలు, వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తుంటే,రేవంత్ రెడ్డి మాత్రం ఇస్తానన్న పెన్షన్ ఇవ్వకుండా నెలకు వచ్చే పెన్షన్ 2 వేల చొప్పున లెక్కేసిన నెలకు వెయ్యి కోట్లతో 21 నెలలుగా 21వేల కోట్ల రూపాయల డబ్బుల్ని వారికి ఖర్చు చేయకుండా దగా చేశారని అన్నారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే ప్రజల్ని గాలికి వదిలేసి పాలన చేసే ముఖ్యమంత్రికి పేదల గోస పట్టదా..? అని ప్రశ్నించారు. పెన్షన్ పై ఇచ్చిన హామీ ప్రకారం నిలబెట్టుకో.. హామీ అమలు చేయడం చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పేద వర్గాల పెన్షన్ ను పెంచని ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీలు కూడా అన్యాయం చేస్తున్నారని,అనేక అంశాల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించే పార్టీలకు ఈ కాళ్లు లేనోళ్ల, ముసలోళ్ళ సమస్యల మీద ఒక నిమిషం మాట్లాడే తీరిక లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష, విపక్ష పార్టీల మౌనం వీడాలని గుర్తు చేశారు.

200 ఇస్తున్న పెన్షన్ 2 వేలకు పెరిగిందంటే, వికలాంగులకు 4 వేలు వస్తున్నాయంటే ఆది పాలకుల దయదక్షణ్యాల వల్ల కాదు,పార్టీల వల్లనో కాదు,పెన్షన్ పెంపు కోసం 13 ఏండ్ల కింద పాలకుల మెడలు వంచేలా లక్షలాది మందితో సభ పెట్టీ కొట్లాట చేస్తానే పెన్షన్ పెరిగిందని అన్నారు.

భూస్వాములకు రైతు భరోసాకు,అభివృద్ధి పేరుతో వేల కోట్ల ఖర్చు పెడుతున్నప్పుడు,

కాళ్ళు,కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయసు మీద పడిన వృద్ధులకు,భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు,

తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల,రక్త హీనత ఇతర రోగులకు ఎందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్ పెంచకుండ అన్యాయం చేస్తున్నావో ఆ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు రోడెక్కి ఆందోళన కొనసాగిద్దామని, ఈరోజు అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించామని,12 న తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల ముందు మహాధర్నా, 20 హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తాం,21 నుండి 26 వరకు గ్రామ పంచాయతీల ముందు నిరసన దీక్షలు,27 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

వయస్సు మీద పడ్డ వృద్ధుల్ని, వికలాంగులను, పేదలకు ద్రోహం చేసిన వారికి పాలించే అర్హత లేదని,అక్టోబర్ లోపు పెన్షన్ పెంచకపోతే లక్షలాది మందితో పరేడ్ గ్రౌండ్లో పెన్షన్ దారుల మహాగర్జన మహాసభతో కుప్ప కూల్చుతామని, పింఛన్దారుల శక్తి ఏందో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

ఎమ్మార్పీఎస్ పోరాటం తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ, వికలాంగుల,వృద్ధుల, వితంతువుల పెన్షన్ 200 నుండి 1000, 1500, 2000 సాధించుకొని ఆంధ్రప్రదేశ్ లోనేడు 6000 సాధించడం జరిగిందని,ఆ స్ఫూర్తి తో తెలంగాణా లో కూడా పెన్షన్ 6000 కు,ఇతర డిమాండ్స్ సాధించేవరకు విశ్రమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా నాయకులు కర్రె మైసయ్య,తిమ్మగల్ల జంగయ్య,ఎండి అనిఫ్ మియా,శంకర్రావు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఫరక్ నగర్ మండల అధ్యక్షులు జోగు నాగభూషణం మాదిగ,అనేగాళ్ల ఆనంద్ మాదిగ,చిర్ర శ్రీను మాదిగ, బాలరాజు మాదిగ,

సీ హెచ్ అశోక్ మాదిగ,శ్రీశైలం మాదిగ,శ్రవణ్ మాదిగ,అలాగే నియోజక వర్గ పెన్షన్ దారులు,వృద్ధులు, వితంతువులు,వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి లడ్డు కైవసం చేసుకున్న వెంకటేష్ దంపతులు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ లోని వారధి యూత్ అసోసియేషన్ వారి యొక్క లంబోదరుడి లడ్డు వేలం కార్యక్రమంలో భాగంగా 81,116 రూపాయలకు లడ్డును దక్కించుకున్న వెంకటేష్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారి యొక్క కుటుంబసభ్యులకు లడ్డు అందజేసి వారిని సన్మానించారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సమ్మక్కసారలమ్మ ఆలయ ఆధునీకరణ..

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర,తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపడతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజనుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ఆధునీకరణను చేపడుతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ పనులను ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభించి జనవరి మొదటి వారంలోగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, మూడు నెలల వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ఆదేశించారని తెలిపారు. వారం రోజుల్లో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ కరపత్రాలు,స్టిక్కర్లను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు..





**ప్రజావినికిడి, (హైదరాబాద్):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా కరపత్రాలు,స్టిక్కర్ల ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ఎమ్మెల్సీ కొమరయ్య,తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,గువ్వల బాలరాజు,గూడూరు నారాయణ్ రెడ్డి,దివాకర్,విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,

1947లో భారత్ స్వతంత్రం సాధించినా,తెలంగాణ మాత్రం నిజాం నియంతృత్వం,రజకార్ల అకృత్యాల కింద నలిగిపోయింది. 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో'లో నిజాం లొంగిపోవడంతో తెలంగాణకు నిజమైన విముక్తి లభించింది. ఒక ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు పండుగలా జరుపుకోవాల్సిన అవసరం ఉంది.

1998లోనే బీజేపీ ఈ రోజును అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలని తీర్మానించి పోరాటం ప్రారంభించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం,కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సహకారంతో 2023 నుండి కేంద్ర ప్రభుత్వం అధికారిక వేడుకలను ప్రారంభించింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఆ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.

అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రాజకీయ కారణాలతో వేరే పేర్లు పెట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి.

నిజమైన తెలంగాణ చరిత్రను ప్రజలకు చేరవేయడం కోసం కరపత్రాలు,స్టిక్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయనున్నాం. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసి, అమర వీరుల త్యాగ స్ఫూర్తిని కొత్త తరాలకు అందించాలిఅని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పని భారంతో ఏఎన్ఎం ల ప్రాణాలను తీయొద్దు..

**తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం(ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు జే.పద్మ**

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్..**



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లపై పని భారం మోపి వారి ప్రాణాలను హరించవద్దంటూ తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం(ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు జయ పద్మ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వానికి విన్నవించారు. సోమవారం ఏఐటియుసి రాష్ట్ర సమితి ఎన్సిడి తోపాటు ఆన్లైన్ అప్ లను రద్దుచేసి పని భారం తగ్గించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఫస్ట్ ఏఎన్ఎం,సెకండ్ ఏఎన్ఎం, అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం,కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాని నిర్వహించారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పేపర్ లెస్ ప్రోగ్రామ్స్ అంటూ మొబైల్ అప్లికేషన్స్ ను ( %ఖుజూజూ%) లను తీసుకువచ్చి ఉద్యోగులను నానా ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. 32 రకాల మొబైల్ అప్లికేషన్స్ ను అప్లోడ్ చేయాలంటే దాదాపు 10 నుండి 16 గంటల సమయం పడుతుందన్నారు. ఒకవైపు ప్రజల ఆరోగ్యం గురించి సర్వేలు, స్క్రీనింగ్ లు,చేస్తూనే మరొకవైపు ఈ ఆన్లైన్ పనులు చేయాలంటే తీవ్ర ఇబ్బందులకి ఏఎన్ఎంలు గురవుతున్నారు అన్నారు. నాన్ కమీనకబుల్ డిసీజెస్ (ఎన్సిడి ) ప్రోగ్రాం లో 35% పాపులేషన్ ను స్క్రీనింగ్ చేయాల్సిన బాధ్యత ఏఎన్ఎంల మీద ఉందని కనుక కచ్చితంగా చేసి తీరాల్సిందేనని అధికారులు బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఒక వ్యక్తికి స్క్రీనింగ్ చేయాలంటే దాదాపు 20 నుండి 30 నిమిషాల వరకు పడుతుందని,ఆన్లైన్ చేయడానికి మరొక 20 నిమిషాలు పడుతుందని అంటే దాదాపు గంటపాటు ఒక వ్యక్తికి సమయం వృధా అయితుందన్నారు. అదీకాక 2017-18 వ సంవత్సరంలో ఎన్సిడి ఫోగ్రామ్ కు కావలసిన డేటా మొత్తం ఏఎన్ఎంలు అధికారులకు చేరవేశారని, ప్రస్తుతం ఆ డేటా తమ వద్ద లేదని మరలా కొత్తగా స్క్రీనింగ్ చేయాలని అధికారులు అడగటం ఎంతవరకు సమంజసం అన్నారు. ఒకానొక దశలో ఏఎన్ఎంలు వీరు ప్రజారోగ్యం గురించి పనిచేస్తున్నారా లేక డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారా అన్న అనుమానం కలుగుతుందన్నారు. సెలవు పెట్టుకున్న , అనారోగ్యంగా ఉన్న ఆన్లైన్ పని కచ్చితంగా




చేయాల్సిందేనంటూ అధికారులు హుకుం జారీ చేస్తున్నారని, దానివలన ఏఎన్ఎంలు పని ఒత్తిడికి గురై చాలామంది ఏఎన్ఎం లకు బ్రెయిన్ ట్యూమర్,బీపీ,షుగర్ లతోపాటు స్పాంటేలైటిస్ లాంటి వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అన్నారు. నాణ్యమైన ట్యాబులు,నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ లేని కారణంగా ఆన్లైన్ కార్యక్రమాలలో జాప్యం జరిగినప్పుడు కూడా అధికారులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు అన్నారు. ఆన్లైన్ వర్క్ ల విషయంలో అధికారుల వేధింపులు మానకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు,దౌర్జన్యాలు సహించం..

**షాద్ నగర్ టిడబ్ల్యూజేఫ్ నాయకుల హెచ్చరిక..**

**నందిగామ ఆదాబ్ హైదరాబాద్ జర్నలిస్టు సందీప్ ఘటనపై స్పందన..**

**షాద్ నగర్, కొత్తూరు,నందిగామ జర్నలిస్టుల మద్దతు..**

**నందిగామ సిఐ ప్రసాద్ ను పెద్దఎత్తున కలుసుకున్న జర్నలిస్టులు..**

**జర్నలిస్ట్ సందీప్ పై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి..**

**నందిగామ కు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆయా మండలాల జర్నలిస్టులు..**

**నందిగామలో జర్నలిస్టు సంఘాలకు అతీతంగా స్పందన..**







**ప్రజావినికిడి,(నందిగామ):**
నందిగామ మండలంలో కొందరి ఆకృత్యాలు పెచ్చుమీరాయని, మీడియాపై దాడులు, దౌర్జన్యాలను ఎంత మాత్రం సహించబోమని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ఇటీవలే ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జర్నలిస్ట్ సందీప్ పై దాడి జరిపిన సంఘటనలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జే.రాఘవేందర్ గౌడ్, నరేష్ ఆధ్వర్యంలో "చలో నందిగామ" కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యక్రమానికి షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఎండి ఖాజాపాషా కెపి,జిల్లా కమిటీ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, నందిగామ కొత్తూరు జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు బాధిత జర్నలిస్టు సందీప్ ను పరామర్శించి,దాడి సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందిగామ పోలీస్ స్టేషన్లో సిఐ ప్రసాద్ కు సమస్యను వివరించారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై ఫిర్యాదులు అందాయని దీనిపై పూర్తి విచారణ చేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని సంఘటనకు గల కారణాలను సిఐ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ అతని తల్లిదండ్రులు సీఐ ప్రసాద్ కు అనేక సమస్యలు వివరించారు.కొందరు రాజకీయంగా దాడులు జరుపుతున్నారని కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని సీఐ దృష్టికి తెచ్చారు. జర్నలిస్టు సందీప్ ను టార్గెట్ చేసి చంపుతామని బెదిరిస్తున్నారని కొందరు వాట్సప్ లో పరోక్షంగా స్టేటస్లు కూడా పెట్టి బెదిరిస్తున్నారని ఈ సందర్భంగా సిఐకు తెలియజేశారు.వచ్చిన సమస్యలను పరిష్కరించి విచారిస్తామని సిఐ ప్రసాద్ హామీ ఇచ్చారు.సిఐ ప్రసాద్ కు సీనియర్ జర్నలిస్టులు కెపి, అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, స్థానిక జర్నలిస్టులు దారా యాదయ్య,కర్ణప్ప, బాలు,సంతోష్, చంద్రశేఖర్,వెంకట్, హరి,సురేష్, నరసింహ,రమేష్ తదితరులు పలు సమస్యలను వివరించారు. అదేవిధంగా కొత్తూరు జర్నలిస్టులు హరి జీవన్,నూర్, మధుసూదన్ గౌడ్, ఆంజనేయులు,అనిల్ కుమార్,అర్జున్ తదితరులు సందీప్ కుటుంబానికి మద్దతు తెలియజేశారు. సందీప్ పై మూకుమ్మడిగా పదుల సంఖ్యలో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని రాజకీయంగా ఎవరు ఒత్తిడి చేసిన పట్టించుకోకుండా నిష్పక్షపాతంగా జర్నలిస్టు సందీప్ ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. యూనియన్లకు అతీతంగా తరలివచ్చిన సీనియర్ జర్నలిస్టులు నూర్, అనిల్, హరి జీవన్, అర్జున్, సంతోష్, నిరంజన్ తదితరులకు టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

**నిష్పక్షపాతంగా విచారణ జరపాలి**

నందిగామ ఆదాబ్ హైదరాబాద్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ సందీప్ పై జరిగిన దాడిని టిడబ్ల్యూజేఎఫ్ అదేవిధంగా యూనియన్లకు అతీతంగా పలువురు ఖండిస్తున్నారని ఈ ఘటనపై పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్థానిక మీడియాతో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు
ఎండి ఖాజాపాషా కేపీ అన్నారు.సందీప్ పై కుట్రపూరితంగా ముకుముడిగా దాడి చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి రౌడీయిజం గుండాయిజం దాడులు సరికావని హితవు పలికారు. ఏదైనా సమస్య ఉంటే ఒకే చోట జీవించేవారు మాట్లాడుకోవాలని భౌతిక దాడులకు పాల్పడడం సబబు కాదని అన్నారు.ఈ ఘటనలో ఎవరి తప్పు ఉన్న పోలీసులు చర్యలు తీసుకోవాలని ఇందులో ఎవరిపై పక్షపాతం అవసరం లేదని నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పోలీసులతో సూచించినట్లు తెలిపారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉండాలని నందిగామలో జరిగిన ఈ సంఘటనలో కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయ ప్రోత్బలంతో దాడులను ప్రోత్సహించారని విమర్శలు వస్తున్నాయి కాబట్టి దీనిపై ప్రత్యేక విచారణ జరపాలని కోరారు.జర్నలిస్టుల మనోభావాలను వారి స్వేచ్ఛను దెబ్బతీస్తే సహించబోమని హెచ్చరించారు. ఇది వర్గాల మధ్య జరిగిన ఘర్షణ సందర్భంగా వారిని విడిపించడానికి వెళ్లిన సందీప్ పై కక్షపెంచుకొని ఈ దాడులు చేశారని దీనిపై జర్నలిస్టులు నిజనిర్ధారణ చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా యాదృచ్ఛికంగా జరిగిందా పోలీసుల విచారణలో తేల్చాలని డిమాండ్ చేశారు. సందీప్ పై మూకుమ్మడి దాడిని మాత్రం టి డబ్ల్యూ పూర్తిస్థాయిగా ఖండిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో షాద్ నగర్ ఫెడరేషన్ నాయకులు కె.వెంకన్న బాబు,బైరమోని మహేష్,దిర్శనం శంకర్ జగన్,బాలు, నందిగామ,కొత్తూరు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను విస్మరించిన కార్పొరేట్ స్కూళ్లు

## ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి



హైదరాబాద్, **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా
పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

# ఎక్కడా యూరియా కొరత లేదు

## నిల్వ చేసుకోవాలన్న ఆలోచన వద్దు

## రైతులకు మంత్రి అచ్చన్నాయుడు సూచన



శ్రీకాకుళం, **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,** ఏడాది అంతటికి ఒకేసారి యూరియా నిల్వ చేసుకోవాలనే రైతులు ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఈ సంవత్సరం 70శాతం మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# రాష్ట్రంలో యూరియా సమస్యకు చెక్

## నడ్డాతో మాట్లాడిన సిఎం చంద్రబాబు

### ఉల్లిని సకాలంలో కొనేగోలు చేయాలని ఆదేశం

### అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

అమరావతి **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,** రాష్ట్రంలో యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మొత్తం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు- అధికారులు ఆయనకు వివరించారు. యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతున్నట్లు- అధికారులు సీఎంకు తెలిపారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు
తీసుకోవాలని సీఎం అన్నారు. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని సీఎం కోరారు. అందుకు నడ్డా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాకు చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.. రాష్ట్రంలో యూరియా సరఫరాపై సమీక్ష నిర్వహించిన సీఎం.. సమావేశం మధ్యలోనే జేపీ నడ్డాకు ఫోన చేశారు.. కాకినాడ తీరానికి వచ్చే నౌకలో 7 వేగన్లు.. ఏపీకి కేటాయించాలని కోరారు.. దీనిపై సానుకూలంగా స్పందించారట నడ్డా.. ఇక, దీంతో, రాష్ట్రానికి 17,293 మెట్రిక్ టన్నుల యూరియాను కాకినాడ పోర్టులో దిగుమతికి జీవో జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో అత్యవసరంగా యూరియా కోసం ఎదురు చూస్తున్న జిల్లాలకు యుద్ధప్రాతిపదికన యూరియాను పంపాలని అధికారులను ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.. రైతులకు ఎక్కడా యూరియా సమస్య లేకుండా చూడాలని స్పష్టం చేశారు..
ఇక, రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉందని మంత్రి అచ్చెన్నాయుడికి తెలిపారు అధికారులు.. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అచ్చెన్నాయుడు.. ఎరువుల కేటాయింపు అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడటం వలనే రాష్ట్రానికి యూరియా కేటాయింపు జరిగిందన్నారు.. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి రైతులకు ఎరువులపై భరోసా ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.. మరోవైపు, రబీ సీజన్ కు కేంద్రం 9.3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను రాష్ట్రానికి కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

## జిఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు -దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు



ముంబై, **సెప్టెంబర్ 8ప్రజావినికిడి,**
అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు-, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు- అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు- ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళుదారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు- వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ-వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి.

# టీమిండియాకు షాకింగ్ ఓటమి ఇచ్చేందుకు తొడకొట్టిన పసికూన..



ఆసియా కప్ 2025లో మరో ట్రోఫీ గెలిచేందుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. టోర్నమెంట్ మంగళవారం (సెప్టెంబర్ 9) ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఒక రోజు అంటే బుధవారం నాడు భారత జట్టు తన మొదటి మ్యాచ్‌ను యూఏఈ తో ఆడనుంది. 14వ తేదీన, పాకిస్తాన్ తో, 19వ తేదీన ఒమన్ తో తలపడనుంది. టోర్నమెంట్‌లో ట్రోఫీని గెలుచుకునేందుకు భారత జట్టు ఓ బలమైన పోటీదారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగితంపై మిగతా జట్లు జట్లు బలహీనంగా కనిపిస్తున్నాయి. కానీ క్రికెట్‌లో ఎప్పుడైనా అపజయాలు జరగవచ్చు. ముఖ్యంగా దిగ్గజ జట్లకు కూడా ఊహించని షాక్ తగలవచ్చు. ఇప్పటికే ఇలాంటి ఓటముల బారిన పడిన జట్లు కూడా ఉన్నాయి. ఓమన్ ఆల్ రౌండర్ సుఫియాన్ మహమూద్ తన జట్టు ఆసియా కప్‌లో కొన్ని ఆటుపోట్లను సృష్టించగలదని నమ్ముతున్నాడు. ఆసియా కప్‌లో తొలిసారి పాల్గొంటున్న ఓమన్ జట్టు సెప్టెంబర్ 12న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఓమన్ సెప్టెంబర్ 15న యూఏఈతో, సెప్టెంబర్ 20న భారత్‌తో తలపడనుంది. మహమూద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన జట్టు ప్రత్యర్థులకు సమస్యలు సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. "ఇలాంటి టోర్నమెంట్‌లో ఆడుతున్నప్పుడు, నిర్భయంగా ఉండాలి. ఎందుకంటే కోల్పోవడానికి ఏమీ లేదు. మీ ప్రతిభను ప్రదర్శించడానికి, మీరు భయాన్ని అధిగమించాలి. మనం ప్రస్తుతం ఆడుతున్నట్లుగా, మంచి క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, మనం నిరాశను కూడా ఎదుర్కోగలమని నేను నమ్ముతున్నాను. ఇది ఒక పెద్ద ప్రకటనలా అనిపించవచ్చు, కానీ ఈ టోర్నమెంట్‌లో మేం బలమైన ప్రభావాన్ని చూపగలమని నాకు పూర్తిగా నమ్మకం ఉంది" అని ఆయన అన్నారు. గత సంవత్సరం టీ20 ప్రపంచ కప్ తర్వాత ఓమన్ క్రికెట్ బోర్డుతో కాంట్రాక్ట్ వివాదాల కారణంగా వారి మొదటి ఎంపిక ఆటగాళ్లలో ఎక్కువ మంది అందుబాటులో లేరు. కాబట్టి, ఆసియా కప్‌లో ఓమన్ రెండవ శ్రేణి జట్టును కలిగి ఉంటుంది. ఈ టోర్నమెంట్ వారికి చాలా ముఖ్యమైనదని, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్ వంటి భారీ జట్లతో మ్యాచ్‌లు ఆడాలని మహమూద్ నొక్కి చెప్పుకొచ్చాడు. ఆసియా కప్ గురించి ఓమన్ కెప్టెన్ జితేంద్ర సింగ్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశాడు. ఇది తనకు భారతదేశంలోని కొంతమంది అత్యుత్తమ స్టార్లతో సంభాషించే అవకాశాన్ని ఇస్తుంది. గత సంవత్సరం పురుషుల ఎమర్జింగ్ ఆసియా కప్‌లో అభిషేక్ శర్మతో ఆడాడు. శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్‌లను మళ్ళీ కలవడానికి అతను చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఆటగాళ్లతో సంభాషించాలని, వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని, వారు తమ ప్రణాళికలను ఎలా సిద్ధం చేస్తారో, అమలు చేస్తారో తెలుసుకోవాలని కోరుకుంటున్నానని జితేంద్ర సింగ్ అన్నాడు.

# 2025 యూఎస్ ఓపెన్ విజేతగా అల్కరాజ్



**రూ.44 కోట్ల ప్రైజ్ మనీ సొంతం**

**రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్ సొంతం**

**జానిక్ సిన్నర్‌ను మట్టికరిపించిన అల్కరాజ్**

యూఎస్ ఓపెన్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్, ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. 6-2, 3-6, 6-1, 6-4తో జానిక్ సిన్నర్‌ను ఓడించి తన కెరీర్‌లో రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇది అతడి ఆరో గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. న్యూయార్క్‌లోని గ్రాండ్ స్లామ్ విక్టరీ సెప్టెంబర్ 2023 తర్వాత మొదటిసారిగా కార్లోస్ అల్కరాస్‌ను నెంబర్ 1 ర్యాంకింగ్ స్థానానికి తిరిగి తీసుకువచ్చింది. 22 ఏళ్ల కార్లోస్ అల్కరాస్, ఓపెన్ ఎరాలో అత్యధిక సార్లు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లను గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఓడించిన అతి పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. 2011లో నోవాక్ జోకోవిచ్ తర్వాత ఘనత సాధించిన మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఇప్పుడు యుఎస్ ఓపెన్ ట్రోఫీతో పాటు ఏకంగా రూ.44 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. రన్నరప్ గా నిలిచిన సినర్ రూ.22 కోట్లు దక్కించుకున్నాడు. రెండోసారి యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన అల్కరాస్‌కు గతంలో కంటే 39 శాతం ఎక్కువ ప్రైజ్ మనీ లభించింది. అయితే, ప్రైజ్ మనీలో ఇంత పెరుగుదల ఎందుకు అల్కరాస్‌కు అంత ఎక్కువ డబ్బు ఎందుకు వచ్చిందిఅయితే ప్రైజ్ మనీ పెరుగుదలకు కారణం టోర్నమెంట్ ప్రారంభానికి ముందే ప్రైజ్ మనీని పెంచడం. గత సంవత్సరం వరకు యూఎస్ ఓపెన్‌లో విజేతకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు 31.74 కోట్ల రూపాయలు) లభించేవి. కానీ 2025లో ఈ ప్రైజ్ మనీని 39 శాతం పెంచి 5 మిలియన్ డాలర్లు (సుమారు 44 కోట్ల రూపాయలు) చేశారు. అల్కరాస్‌కు ఈ భారీ మొత్తమే లభించింది. రన్నరప్ అయిన యానిక్ సిన్నర్‌కు దానిలో సగం అంటే, సుమారు 22 కోట్ల రూపాయలు లభించాయి. విజయం అనంతరం అల్కరాస్ మాట్లాడుతూ %-% 'నేను ఇప్పుడు నా కుటుంబం కంటే సిన్నర్‌ను ఎక్కువగా చూస్తున్నాను. అతనితో కోర్ట్, లాకర్‌రూమ్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది' అని నవ్వుతూ అన్నాడు. తన శిష్యుడు అద్భుతంగా ఆడాడని కోచ్ జువాన్ కార్లోస్ ఫెర్రెరో ప్రశంసించగా, అల్కరాజ్ కూడా 'నేను పర్ఫెక్ట్‌గా ఆడాను. సిన్నర్‌ను ఓడించాలంటే ఇలాగే ఆడాలి' అని వ్యాఖ్యానించాడు. సిన్నర్ మాత్రం 'అతను నన్ను మించిపోయాడు. నేను చేయగలిగినంత చేశాను కానీ అతను కీలక సమయాల్లో తన స్థాయిని పెంచుకున్నాడు' అని అన్నాడు. అల్కరాజస్ ప్రతి అద్భుత షాట్‌కి ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఒక అద్భుత వాలీ తర్వాత అల్కరాజ్ కూడా స్వయంగా 'వావ్!' అంటూ చిరునవ్వు చిందించాడు. మరోసారి చేసిన ఓవర్‌హెడ్ స్మాష్ స్టేడియంలో హోరెత్తించింది. సిన్నర్ మాత్రం అసహనం వ్యక్తం చేస్తూ రాకెట్‌ను నేలపైకి విసరడం, నిరాశ చూపించడం కనిపించింది. మొత్తంగా, గత రెండు సీజన్లలో సిన్నర్ ఇతర ఆటగాళ్లపై 109-4 రికార్డు ఉన్నా, అల్కరాజ్‌పై మాత్రం 1-7 వెనుకబడి ఉన్నాడు. వింబుల్డన్‌లో ఓడిన తర్వాత, యూఎస్ ఓపెన్‌లో గెలిచి 'నా కెరీర్‌లోనే అత్యుత్తమ టోర్నమెంట్ ఇది' అని అల్కరాస్ ఆనందం వ్యక్తం చేశాడు.

# ఆకాశమే హద్దుగా చెలరేగిన జాక్ బెథిల్



ఇంగ్లాండ్ బ్యాటర్ జాక్ బెథిల్ దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఫోర్లు, సిక్సర్లతో సఫారీ బౌలర్లను ఊచకోత కోశాడు. అసలే మొదటి రెండు వన్డేలు జట్టు ఓడిపోయింది. పరువు నిలబడాలంటే.. మూడో వన్డే కచ్చితంగా గెలవాల్సిందే. ఇక ఆ వన్డేలో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌తో రచ్చలేపింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 414 పరుగులు చేసింది. ఈ భారీ స్కోర్‌లో జాకబ్ బెథిల్ కీలక పాత్ర పోషించాడు. మిడిలార్డర్‌లో వచ్చిన ఈ బ్యాటర్.. 82 బంతుల్లో 110 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఇతడికి తోడు సీనియర్ బ్యాటర్ జో రూట్ సెంచరీతో కదంతొక్కాడు. ఇద్దరు కలిసి మూడో వికెట్‌కు 150కి పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మనోడు కేవలం 15 వన్డేలు మాత్రమే ఆడాడు. ఈలోపే తన సత్తా ఏంటో వన్డే క్రికెట్‌కు చూపించాడు. 40 యావరేజ్‌తో 4 హాఫ్ సెంచరీలు, 1 సెంచరీ చేశాడు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించిన బెథిల్.. కోహ్లీ శిష్యరికంలో బ్యాటింగ్‌లో మెలుకువలు నేర్చుకున్నాడు. ఇదే ఫాం కంటిన్యూ చేస్తే బెథిల్‌ను వన్డే క్రికెట్‌లో ఆపడం కష్టమేనని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.

# దక్షిణాఫ్రికాపై ఇంగ్లాండ్ భారీ విజయం



- **342 పరుగుల తేడాతో విక్టరీ**
- **ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్‌ల్లో అతిపెద్ద విజయం**

సౌతాంప్టన్‌లో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లాండ్ టీమ్ అద్భుత ప్రదర్శన చేసింది. దక్షిణాఫ్రికాపై 342 పరుగుల తేడాతో గెలిచి ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్‌ల్లో అతిపెద్ద విజయం సాధించింది. ఈ విజయంతో 2023లో భారత్ శ్రీలంకపై నమోదు చేసిన 317 పరుగుల రికార్డును ఇంగ్లాండ్ చెరిపేసింది. అంతేకాదు ఈ మ్యాచ్ కారణంగా రికార్డుల మోత మోగిపోయాయి. ఆరంభంలో జేమీ స్మిత్ (62), బెన్ డకెట్ (31) వేగంగా రన్స్ చేశారు. ఆ తర్వాత జోరూట్, జెకబ్ బెతెల్ జత కట్టి 182 పరుగుల భాగస్వామ్యం అందించారు. 21 ఏళ్ల బెతెల్ (110) తన తొలి శతకం నమోదు చేసి రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. రూట్ తన 19వ సెంచరీ (106) సాధించాడు. చివర్లో జోస్ బట్లర్ (62 నాటౌట్, 32 బంతుల్లో) దుమ్మురేపడంతో ఇంగ్లండ్ 414 పరుగులు సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు 414 పరుగులు చేసింది. జేమీ స్మిత్ వేగవంతమైన అర్ధశతకం సాధించగా, బెన్ డకెట్ కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత జో రూట్, జెకబ్ బెతెల్ కలిసి 182 పరుగులు తీశారు. రూట్ తన 19వ సెంచరీని నమోదు చేయగా, 21 ఏళ్ల బెతెల్ తన తొలి అంతర్జాతీయ శతకంతో రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు. చివర్లో జోస్ బట్లర్ 32 బంతుల్లో 62 పరుగులు చేసి జట్టు స్కోరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాడు. భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా పూర్తిగా కుప్పకూలింది. కెప్టెన్ బవుమా గాయంతో ఆడలేకపోవడం జట్టుకు పెద్ద మైనస్ అయ్యింది. ఆర్చర్, కార్స్ మెరుపు బంతులకు టాప్ ఆర్డర్ బోల్తా కొట్టగా, అదిల్ రషీద్ స్పిన్‌తో టెయిల్‌ఎండర్లను చిత్తు చేశాడు. మొత్తం మీద దక్షిణాఫ్రికా 72 పరుగులకే ఆలౌటై తమ రెండో కనిష్ఠ స్కోరు నమోదు చేసింది. సిరీస్‌ను 2%-%1తో దక్షిణాఫ్రికా గెలిచినా, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చారిత్రక విజయం సాధించింది. ఈ భారీ విజయంపై అభిమానులు సోషల్ మీడియాలో తమదైన రీతిలో కామెంట్స్ పెడుతున్నారు. ఈ ఘనవిజయం తర్వాత అభిమానులు 'జో రూట్ క్లాస్ తిరిగి వెలుగుచూసింది', 'జెకబ్ బెతెల్ భవిష్యత్ స్టార్', 'జోఫ్రా ఆర్చర్ ఆగ్రహం చూడటానికి మజాగా ఉంది' అంటూ కామెంట్లు చేశారు. కొందరు '342 పరుగుల తేడా అంటే ఊహించలేనిది, ఇదే నిజమైన బాజ్‌బాల్' అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.

# సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణం

**- సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన**

వన్డే క్రికెట్ చరిత్రలోనే సౌతాఫ్రికా అత్యంత ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 54 ఏళ్ల వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిన జట్టుగా సౌతాఫ్రికా చెత్త రికార్డును నమోదు చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో సౌతాఫ్రికా 342 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. వన్డేల్లో పరుగుల పరంగా ఇంత భారీ తేడాతో ఓడిన జట్టు సౌతాఫ్రికా మాత్రమే. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో అసాధారణ ప్రదర్శనతో విజయాన్నందుకొని ఇంగ్లండ్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్ గెలుచుకుంది. అలాంటి ఆఖరి వన్డేలో 72 పరుగులకే ఆలౌటైంది. ఈ పరాజయంపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన వ్యక్తం చేశాడు. తొలి రెండు వన్డేల్లో గెలిచి ఆఖరి మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడం అత్యంత దారుణమని అసహనం వ్యక్తం చేశాడు. సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణమని చెప్పుకొచ్చాడు.'ఈ ఘోర పరాజయానికి ఎలాంటి సాకులు లేవు. ఈ రోజు మేము బాగా ఆడలేదు. ఇంగ్లండ్ వంటి టాప్ టీమ్‌తో ఆడేటప్పుడు సరిగ్గా ఆడకపోతే మన బలహీనతలు బయటపడుతాయి. ఆస్ట్రేలియాలో కూడా ఇలాగే జరిగింది. అక్కడ కూడా సిరీస్‌ను 2-0తో గెచుకున్న తర్వాత ఆఖరి వన్డేలో 400 పరుగులకు పైగా సమర్పించుకున్నాం. ఇలాంటి మ్యాచ్‌ల్లో మేము పేలవ ప్రదర్శన చేస్తున్నాం. ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదు. ఈ ఓటమి కొంచెం ఇబ్బందికరంగానే ఉంది. బహుశా మా ఆగాళ్లు సిరీస్ గెలిచామనే ఉదాసీనతో ఆడినట్లున్నారు. ఫీల్డింగ్ కూడా మా స్థాయికి తగ్గట్లు లేదు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌పై ఫోకస్ పెట్టాం. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకాలను ఈ సిరీస్ నుంచి ప్రారంభిస్తాం. ఈ వన్డే సిరీస్‌లో ఘోర పరాజయం ఎదురైనా.. మాకు అనేక సానుకూలంశాలు ఉన్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో అనుభవం లేని ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన చేశారు.'అని శుక్రి కాన్రాడ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 414 పరుగులు చేసింది. జోరూట్(100), జాకోబ్ బెతెల్(110) శతకాలతో రాణించారు. అనంతరం సౌతాఫ్రికా 72 పరుగులకే ఆలౌటైంది. జోఫ్రా ఆర్చర్(4/18), ఆదిల్ రషీద్(31/3) సఫారీ పతనాన్ని శాసించారు. బ్రైడన్ కార్స్(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు.




# చరిత్ర సృష్టించిన మహమ్మద్ నవాజ్



పాకిస్థాన్ లెఫ్టార్మ్ స్పిన్నర్ మహమ్మద్ నవాజ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో పాకిస్థాన్ తరఫున హ్యాట్రిక్ సాధించిన తొలి స్పిన్నర్‌గా నిలిచాడు. ఆసియా కప్ 2025 టోర్నీకి సన్నాహకంగా యూఏఈ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్ ఫైనల్లో నవాజ్ ఈ ఫీట్ సాధించాడు. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో మహమ్మద్ నవాజ్(5/19) ఐదు వికెట్ల ప్రదర్శనతో అఫ్గానిస్థాన్ పతనాన్ని శాసించాడు. అఫ్గానిస్థాన్ ఇన్నింగ్స్ 6వ ఓవర్‌లో చివరి రెండు బంతులకు అఫ్గాన్ బ్యాటర్లు దార్విష్ రసూలీ(0), అజ్మతుల్లా ఒమర్జాయ్(0)లను పెవిలియన్ చేర్చిన మహమ్మద్ నవాజ్.. తన మరుసటి ఓవర్ తొలి బంతికి ఇబ్రహీం జద్రాన్(9)ను స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చి హ్యాట్రిక్ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. మహమ్మద్ నవాజ్ కంటే ముందు ఫహీమ్ అష్రాఫ్, మహమ్మద్ హస్నైన్‌లు పాక్ తరఫున టీ20ల్లో హ్యాట్రిక్ సాధించారు. కానీ ఈ ఇద్దరూ పేసర్లే కావడం గమనార్హం. ఓవరాల్‌గా టీ20ల్లో హ్యాట్రిక్ తీసిన 74వ బౌలర్‌గా మహమ్మద్ నవాజ్ నిలిచాడు.మహమ్మద్ నవాజ్(5/19) అసాధారణ ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 75 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 141 పరుగులు చేసింది. ఫకార్ జమాన్(27), సల్మాన్ అఘా(24), మహమ్మద్ నవాజ్(25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్(3/38) మూడు వికెట్లు తీయగా.. ఫజలక్ ఫరూఖీ(2/19) రెండు వికెట్లు పడగొట్టాడు. నూర్ అహ్మద్(2/17) రెండు వికెట్లు తీసాడు. అనంతరం అఫ్గాన్ 66 పరుగులకే కుప్పకూలింది. సెదిఖుల్లా అటల్(13), రషీద్ ఖాన్(17) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. పాక్ బౌలర్లలో మహమ్మద్ నవాజ్‌కు తోడుగా అబ్రర్ అహ్మద్(2/17), సుఫియన్ ముఖీమ్(2/9) రెండేసి వికెట్లు తీసారు. ఈ గెలుపుతో ట్రై సిరీస్‌ను పాక్ సొంతం చేసుకుంది. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన మహమ్మద్ నవాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఆసియా కప్ 2025 ముందు దక్కిన ఈ విజయం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయనుంది.

# ఒకే చోట శ్రీలీల, కార్తీక్ ఆర్యన్ కుటుంబాలు..

## డేటింగ్ వార్తలకు మళ్లీ రెక్కలు



బాలీవుడ్ యువ కథానాయకుడు కార్తీక్ ఆర్యన్, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరింది. కేవలం తెరపైనే కాకుండా, తెర వెనుక కూడా వీరిద్దరి మధ్య ప్రత్యేక అనుబంధం ఉందని జరుగుతున్న ప్రచారానికి తాజాగా జరిగిన ఓ సంఘటన ఆజ్యం పోసింది. ఇటీవల ముంబైలోని కార్తీక్ ఆర్యన్ నివాసంలో జరిగిన గణేశ్ వేడుకలకు శ్రీలీల తన కుటుంబంతో సహా హాజరయ్యారు. ఇరు కుటుంబాలు కలిసి పండుగ జరుపుకోవడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ప్రస్తుతం వీరిద్దరూ అనురాగ్ బసు దర్శకత్వంలో ఓ ప్రేమకథా చిత్రంలో కలిసి నటిస్తున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి వీరి మధ్య స్నేహం కంటే ఎక్కువే ఉందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఏకంగా కార్తీక్ ఇంటికి శ్రీలీల తన కుటుంబాన్ని తీసుకురావడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. ఈ వేడుకలో ఇద్దరూ తెలుపు రంగు దుస్తులు ధరించి ఒకరికొకరు జోడీగా కనిపించారు. ఇరు కుటుంబాలు కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా, గతంలో కార్తీక్ తల్లి మాల తివారీ చేసిన వ్యాఖ్యలను నెటిజన్లు గుర్తుచేసుకుంటున్నారు. మార్చిలో జరిగిన ఐఫా అవార్డుల వేడుకలో ఆమె మాట్లాడుతూ, "నా కొడుక్కి కోడలిగా ఓ మంచి డాక్టర్ రావాలి" అని తన మనసులోని మాటను బయటపెట్టారు. వృత్తిరీత్యా శ్రీలీల ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కావడంతో, కార్తీక్ తల్లి కోరుకున్న కోడలు ఈమెనే అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

# 'తెలుసు కదా' సినిమాపై రాశి ఖన్నా భావోద్వేగ పోస్ట్

యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'తెలుసు కదా' షూటింగ్ చివరి అంకానికి చేరుకుంది. ఈ సినిమాలో నటిస్తున్న హీరోయిన్ రాశి ఖన్నా తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను తాజాగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సినిమాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పంచుకున్నారు.
"కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా కొన్ని కథలు గుర్తుండిపోతాయి. 'తెలుసు కదా' అలాంటి కథే. ఈ సినిమా ప్రయాణం నాకు ఎంతో ప్రత్యేకం. ఈ జర్నీలో నాతో ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మేం సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని రాశి ఖన్నా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆమె పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది.
ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతుండటం విశేషం. సిద్ధు సరసన రాశి ఖన్నాతో పాటు శ్రీనిధి శెట్టి కూడా మరో కథానాయికగా నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.
ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ రూపొందుతున్న ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.




# రజనీతో నాకు పోటీ లేదు.. త్వరలోనే సినిమా


## : దుబాయ్‌లో కమల్ క్లారిటీ




దక్షిణ భారత సినీ పరిశ్రమలో కొన్ని దశాబ్దాలుగా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న కల నిజం కాబోతోంది. ఇద్దరు మహానటులు, దిగ్గజాలు రజనీకాంత్, కమల్ హాసన్ మళ్లీ కలిసి ఒకే తెరపై కనిపించనున్నారు. దాదాపు 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఇద్దరూ కలిసి నటించబోతున్నట్లు స్వయంగా కమల్ హాసన్ అధికారికంగా ప్రకటించారు. దుబాయ్‌లో జరిగిన సైమా అవార్డుల వేడుకలో ఈ సంచలన ప్రకటన చేసి అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.
ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ.. "ఇన్నాళ్లూ ప్రజలే మా మధ్య పోటీని సృష్టించారు. కానీ, నా మిత్రుడు రజనీకాంత్‌తో నాకు ఎలాంటి విభేదాలు లేవు. మేమిద్దరం త్వరలోనే చేతులు కలపబోతున్నాం" అని స్పష్టం చేశారు. ఒకరి సినిమాలను మరొకరం నిర్మించుకోవాలని కూడా గతంలో ప్రయత్నించామని ఆయన గుర్తుచేసుకున్నారు. కమల్ మాటల్లోని విశ్వాసం చూస్తుంటే, ఈ భారీ ప్రాజెక్ట్ అతి త్వరలోనే పట్టాలెక్కడం ఖాయమనిపిస్తోంది.

# అలా చేయడం పొరపాటే.. చాలా నేర్చుకున్నా

## : బెల్లంకొండ



టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హారర్ కామెడీ జోనర్ లో కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాగా రానున్న ఆ మూవీ సెప్టెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో బెల్లంకొండ ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉన్నారు. కిష్కింధపురితో మంచి కమ్ బ్యాక్ ఇస్తాననే నమ్మకంతో ఉన్న ఆయన.. వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంటున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. కిష్కింధపురి మూవీ విమర్శకులతోపాటు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. సినిమాను నిజాయితీగా తీశామని తెలిపారు. హర్రర్ అనుభవాన్ని భంగపరచకుండా కామెడీ అంశాలను చాలా జాగ్రత్తగా సమతుల్యం చేశామని చెప్పుకొచ్చారు. సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ట్రైలర్ లోన విలన్ గుర్తింపును ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టామని తెలిపారు. అయితే మ్యూజిక్ కోసం మొదట ప్రముఖ అజనీష్ లోక్ నాథ్ ను సంప్రదించామని, కానీ అది కుదరలేదని చెప్పారు. అజనీష్ బిజీ షెడ్యూల్ వల్ల ఇతర ఎంపికలు పరిశీలించామని తెలిపారు. అయితే తాను రీమేక్ లు చేయడం పొరపాటు అని బెల్లంకొండ అంగీకరించారు. ఛత్రపతి, భైరవం సినిమాలు అనుకున్నంతగా వర్కవుట్ కాలేదని ఒప్పుకున్నారు. ఆ సినిమాల నుంచి నేర్చుకున్న పాఠాలు గురించి ఆలోచించానని బెల్లంకొండ శ్రీనివాస్ ఇంటర్వ్యూలో తెలిపారు. షూటింగ్ లు, ప్రమోషన్ల సమయంలో తన సహకారం లేదని ఇండస్ట్రీలో వస్తున్న రూమర్లను ప్రస్తావించారు. ఒకవేళ సహకారం లేకపోతే 65 పని దినాల్లో సినిమాను ఎలా పూర్తి చేస్తామని క్వశ్చన్ చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టుల మధ్య మారాల్సి వచ్చిందని తెలిపారు. అంతేగాని, తాను ఎప్పుడూ షూటింగ్ పై ఫోకస్ పెడతానన్నారు. ఇక కిష్కింధపురి విషయానికొస్తే.. కౌశిక్ పగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే బెల్లంకొండ, అనుపమ కాంబినేషన్ లో వచ్చిన రాక్షసుడు మూవీ మంచి హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. మరి ఇప్పుడు కిష్కింధపురి ఎలా ఉంటుందో వేచి చూడాలి.



# సోషల్ మీడియా వేధింపులు..

## పోలీసులను ఆశ్రయించిన నటి సుధ

సోషల్ మీడియాలో తనను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారంటూ సినీ నటి రంగ సుధ పోలీసులను ఆశ్రయించారు. తన వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను ఆన్‌లైన్‌లో పెట్టి వేధిస్తున్న రాధాకృష్ణ అనే వ్యక్తిపై ఆమె హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈరోజు ఫిర్యాదు చేశారు.గతంలో తామిద్దరం సన్నిహితంగా ఉన్న సమయంలో తీసిన ప్రైవేట్ ఫొటోలు, వీడియోలను బయటపెడతానంటూ రాధాకృష్ణ కొంతకాలంగా తనను బెదిరిస్తున్నాడని రంగ సుధ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం రాధాకృష్ణతో పాటు కొన్ని ట్విట్టర్ ఖాతాల నుంచి కూడా తనపై అభ్యంతరకరమైన పోస్టులు పెడుతూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆమె పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.నటి రంగ సుధ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు వారు తెలిపారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. కాగా, గతంలో రంగ సుధ, రాధాకృష్ణ మధ్య సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613